

# బూమెరాంగ్

'స్టీవెన్సన్'

కలకత్తా "స్టీల్డా" స్టేషన్‌లో బయల్దేరిన డార్జిలింగ్ మెయిలు అలుపూ, సొలుపూ లేకుండా, సూపర్ ఫాస్ట్‌గా పోతోంది. హిమాలయాల దిశగా, ఎన్నడూ చూడని టూరిస్టులకు, ఓ భూతలస్వర్గాన్ని చూపించబోతున్నానన్న ఆనందం కాబోలు, భలే హుషారుగా పరుగెడుతోంది.

4-11-94 ఆంధ్రజ్యోతి వారపత్రిక

స్లీపర్ కోచ్‌లో క్రింద బెర్తుల మీద పండుకుని ఉన్నారు ఒక "మేడ్ ఆన్ అర్త్ కపుల్" కుసుమ అండ్ సతీష్. నిద్రపోనీయకుండా, చలి పొడుచుకు తింటూంది. తలకుకట్టుకున్న స్కార్ఫ్‌ను మరికాస్త గట్టిగా బిగించుకుని ఎయిర్‌పిల్లో మీద చేరబడింది మళ్ళీ. నిద్రరావటం లేదు. సతీష్ వంక చూసింది. "హేపీమేన్" మనిషి నిద్రపోయే భంగిమ వారి వ్యక్తిత్వాన్ని తెలుపుతుందట. తాను 'కరక్ట్' అనుకున్నది, ఫలితం మంచైనా, చెడైనా — చేసేస్తాడు సతీష్! నిర్భయంగా, నిష్కల్మషంగా ఆలోచిస్తాడు, ఆ అభిప్రాయాలను, అంతకంటే ఖచ్చితంగా కుండ బ్రద్దలు కొట్టినట్టు చెప్పేస్తాడు. ఎంత 'ఫాస్ట్'గా జీవించినా, అంత 'స్లో'గా ఆలోచిస్తాడు కూడా! అలా ఆలోచించగలిగిన హృదయం ఉండబట్టే, ఈనాడు తన జీవితం నిలబడింది.

స్త్రీ సమస్యలు ఇంత భయంకరమైనవని పెళ్ళయిందాకా తనకు తెలియదు. ఒళ్ళు గగుర్పొడుస్తూంది, వ్యవస్థనీ, మనుష్యులను తలంచుకుంటే! 'ఈ దేశంలో మనికి ఉన్న విలువ ఇంతేనా!' అన్పించింది కుసుమకు. ఇరవై ఏళ్ళొచ్చేవరకు, పేపర్లో చదివి మర్చిపోవటం తప్ప — ఈ వరకట్న హత్యలూ, కిరోసిన్ కాల్చివేతలూ, స్త్రీ వేధింపులూ, నిజంగా ఈ దేశంలో జరుగుతున్నవేనని, అవి అంత భయంకరంగా ఉంటాయని కుసుమకి స్వానుభవం మీదగా తెలిసిరాలేదు. మమ్మీ, డాడీ తనను ఎంత ముద్దుగా చూసేవారు! వ్యక్తిగా తనకి ఎంతగౌరవం ఇచ్చి పెంచారు! అసలు అందరి ఇళ్ళల్లో — ఆలా పరస్పరానురాగాలతో ఉండరా! ఒకే చూరుక్రింద, ఒకే గిన్నెలో అన్నంతిని, కలిసి తిని, జీవించినా వారి మధ్య విలువలు ఏర్పడవా! — భగవాన్! ఈ భూమ్మీద నాకింకా నూకలు మిగిలిపోయాయని చెప్పి, నన్ను వెలికితీసావు! థాంక్స్ టు యూ! — అనుకుంది కుసుమ నిట్టూరుస్తూ. అందరికీ ఉయ్యాలూవుతూ, మంచి నిద్రలోకి తీసుకెళ్ళింది డార్జిలింగ్ మెయిలు. కుసుమ ఒక్కర్తే మెలకువగా ఉంది. అవును! అగాధాన్ని దాటి, ప్రపంచపు లోతుల్లోకి చూసి, కళ్ళు తిరిగి, ప్రాణాలు పోకముందే ఇవతలి ఒడ్డున కాలుపెట్టి — ఇప్పుడే తేరుకుంటూంది. నిద్రరావటం అసంభవం. పైన నీలరంగు బెడ్‌లాంప్ వెలుగుతూ చిన్నచిన్న కీటకాలను ఆకట్టుకుంటోంది. జరిగినవన్నీ మళ్ళీ గుర్తు రావటం మొదలు పెట్టాయి కుసుమకు.

* * * * *

"కుసుమా! సతీష్ నిన్ను ప్రేమిస్తున్నాడు. నీకిష్టమైతే పెళ్ళి కూడా చేసుకుంటానంటున్నాడు. మరి నీ అభిప్రాయాన్ని, అన్నయ్యగా కాక, స్నేహితుడిగా అడుగుతున్నాను. నువ్వు ఒప్పుకుంటే నీ అన్నయ్యగా మమ్మీని, డాడీని కూడా ఒప్పిస్తాను."

చెప్పటం పూర్తి చేసి చెల్లాయి వంక చూశాడు నవీన్.

కుసుమ కాస్సేపు ఏంమాట్లాడలేదు. తర్వాత, మెల్లగా అంది, "నాకు సంబంధం నిశ్చయమైందని, వచ్చే జనవరిలో నా పెళ్ళని నువ్వు సతీష్‌కు చెప్పలేదా అన్నయ్యా!"

"లేదు! ఎందుకంటే ఆ హైదరాబాద్ సంబంధం కంటే, నువ్వు సతీష్‌ను చేసుకోవటం నాకిష్టం. ఇరవై ఏళ్ళ స్నేహితుడిగా 'సతీష్' ఏవిటో నాకు బాగా తెలుసు. ఇకపోతే ఆ హైదరాబాద్ కుర్రాడెలాంటివాడో మనకు తెలియదు."

"తెలియకపోయినంత మాత్రాన, అతనిని చెడ్డవాడుగా మనం చిత్రీకరించుకోవడం పొరపాటేమోనని నాకు అనిపిస్తుంది."

"యూమే బీ రైట్ కుసుమా! అందుకే సతీష్‌కు నీ పెళ్ళి గురించి చెప్పలేదు. ఎవర్ని ఎన్నుకోవాలో నీకు తెలుసని నా నమ్మకం. అందుకే నిర్ణయాన్ని నీకే వదిలేశాను. కట్టుకోవాల్సింది నువ్వు, యూ ఆర్ మై సిస్టర్! అండ్ యూ విల్ నెవర్ డూ రాంగ్!" — కుసుమ చెక్కిళ్ళను చేతుల్లోకి తీసుకుని చెప్పాడు నవీన్.

"అయామ్ సారీ అన్నాయ్యా! సతీష్ అంటే నీకో మంచి స్నేహితుడని మాత్రం అభిప్రాయం ఉంది. ఆ విధంగా సతీష్ గురించి ఆలోచన నాకు రాలేదు. అఫ్‌కోర్స్! అతనికి రావటంలో తప్పుందని నేనటంలేదు. సతీష్‌ను కాదనటానికి, ఆ సంబంధం ప్రిఫర్ చెయ్యటానికి, పరిస్థితులు కూడా అలానే ఉన్నాయి. సతీష్ ఎక్కడో డార్జిలింగ్‌లో ఉంటున్నాడు, ప్రైవేటు జాబ్ చేస్తున్నాడు. సత్యమూర్తి, అంటే ఆ హైదరాబాద్ కుర్రాడు వైజాగ్‌కి దగ్గరలో ఉన్నాడు. గవర్నమెంటు జాబ్ చేస్తున్నాడు. పెళ్ళంటే, ఇలాంటివి కూడా ఆలోచించాలి కదన్నయ్యా!" అంది కుసుమ.

"ఓకే తల్లీ! నువ్వు ఆలోచించినంత సీరియస్‌గా నేను ఆలోచించలేదు. ఫర్వాలేదు, సతీష్‌కు నేను వీలయినంతవరకు వాడిని బాధపెట్టకుండా చెప్పేస్తానులే! నీకు తెలుసుగా! వాడంటే ప్రాణం నాకు.. నీ మీద ఆ అభిప్రాయమున్నా వాడు, డొంకదారులు వెదక్కుండా నిష్కళ్మషంగా, ధైర్యంగా నన్ను అడిగాడు. అందుకే వాడంటే నాకు చాలా ఇష్టం!" అన్నాడు నవీన్. గానీ, ఆతనిలో కలిగిన డిసప్పాయింట్‌మెంట్ మాత్రం దాచినా దాగటంలేదు.

అన్నయ్య కాస్త బాధపడ్డాడని గ్రహించింది కుసుమ. గానీ తాను నిస్సహాయురాలు. పెళ్ళిచూపుల నాటి నుండే, సత్యమూర్తి అంటే ఇష్టం కలిగింది. తనకి, ఎందుకంటే!... ఏమో తెలియదు... మేడిన్ హెవెన్ అన్నారందుకే!

* * * * *

"వివేకానంద ఎక్స్‌ప్రెస్" విశాఖపట్నం రైల్వేస్టేషనులో ఆగివుంది. 'త్రివేండ్రం' నుంచి అంత పొడవైన రైలూ, పరిగెత్తి, పరిగెత్తి, సేద దీర్చుకుంటున్నట్టుగా ఉంది. ఇంకా దాదాపు రోజున్నర పరిగెత్తాలి.

మనసంతా ఖాళీ అయిపోయినట్టు, ప్రపంచంలో తన కోసం ఇంకేవీ మిగల లేదన్నట్టు ఫీలవుతున్నాడు సతీష్. ఇంతకు ముందు ఇలా డార్జిలింగ్ తిరిగి వెళ్ళిపోయేటప్పుడు స్నేహితుడ్ని, విశాఖపట్నాన్ని, విడిచి వెళ్ళడానికి చాలా బాధపడిపోయేవాడు. ఈ సారి అంతకన్నా బాధగా, స్నేహాన్నే విడిచి వెళ్తున్నట్టుగా అన్పించింది. ఛ! అలాంటి ఆలోచన తనకు రాకూడదు. కుసుమ విషయంలో కాయైనా, పండైనా — అది, నవీన్‌కూ తనకూ మధ్య ఉన్న అనుబంధానికి మచ్చకాకూడదన్న కృతనిశ్చయంతో ఉన్నాడు. అవును! స్నేహం ఒక్కటే ప్రతిఫలాన్ని కోరదు.

"అయామ్ సారీ రా!" — ఆరో సారి అన్నాడు నవీన్.

"నో! యూవిల్ నాట్ బి సారీ! ఎందుకురా, వెళ్ళిపోయే ముందు నన్నింకా బాధపెడతావ్! ఫలితం ఏమైనాసరే, మనిద్దరం ఇలాగే స్నేహితులుగా వుంటామని, ఉందామని — మనం శపథాలు చేసుకోలేదా! బైదిబై! నా సంగతి విడిచిపెట్టు. నీ సంగతేవిట్రా!

"ఏమిటది?"

"అదే నీ పెళ్ళి సంగతి. కాస్త సీరియస్‌గా ఆలోచించమంటున్నాను. అది మన ఫ్రెండ్‌షిప్‌కి ఆఖరి ఛాలెంజ్! నీకూ, నాకూ పెళ్ళయికూడా — మన భార్యల వల్ల — మనమిద్దరం దూరస్థులం కాకూడదు. అదిమన స్నేహానికి టార్గెట్! ఎన్నో స్నేహాలు, ప్రసిద్ధికెక్కినవి స్త్రీవల్లే సమాధైపోయాయని చరిత్ర చెబుతుందిలే! మన స్నేహం అలా కాకూడదు" నవ్వుతూ అన్నాడు సతీష్.

"అలా ఎన్నటికీ కాదు! బిలీవ్ ఇన్‌మి" సతీష్ భుజాలపై చేతులేసి మరీ చెప్పాడు నవీన్.

"నో! బిలీవ్ ఇన్ అజ్ — బోత్!" అన్నాడు సతీష్.

గార్డుగారు వీళ్ళ స్నేహానికి అసూయపడుతున్నట్టు, విజిల్ వేశాడు. స్నేహితులిద్దరూ ఆఖరిగా మనసారా కౌగలించుకున్నారు. మాటలకందని భావాలు — మరో నిమిషమో! అరనిమిషమో... రైలు కదిలింది.... టెంపరరీగా వాళ్ళ స్నేహాన్ని విడదీసింది.

* * * * *

కుడికాలు మోపింది కుసుమ కౄరప్రపంచంలోకి. ఫస్ట్‌నైట్!... ఫ్రస్ట్రేటింగ్ నైట్!!

తానుగదిలో కొస్తూనే 'హలో' అన్నాడు సత్య

మూర్తి. ఆ తర్వాత చేతిలో పాలగ్లాసు తీసు కుని "అరె! చల్లారిపోయాయే! కాస్త వేడిచేసి తీసుకురా!" అభ్యర్థనలా లేదు, ఆర్డరులా వుంది.

పాలు వేడిచేసి తెచ్చింది. కుసుమ.

"అలా కూర్చో!" అంటూ ఖాళీ పాలగ్లాసు టీపాయ్‌మీద పెట్టి తలుపు గొళ్ళెం పెట్టాడు. స్త్రీ సాహచర్యం అతనికి క్రొత్తకాదని, ఆ ఐదు నిమిషాలలోనే గ్రహించేసింది కుసుమ.

వచ్చి ప్రక్కన కూర్చుని, సిగరెట్ వెలిగించి, గుప్పున పొగవదుల్తూ.... 'ఛ! మానర్‌లెస్ బ్రూట్' అనుకుంది కుసుమ. వ రిమళాలు విరజిమ్ముతున్న మల్లెపూలు అతనికి ఆహ్లాదాన్నీ, అనుభూతినీ కలిగించటంలేదు... ఔనుమరి! మల్లెపూలు సానికొంపల్లో కూడా మస్తుగా ఉంటాయి.

ఆ తర్వాత!... తనకి ఒంటినిండా తేళ్ళూ, జెర్రెలూ ప్రాకాయి. ఒక చేతిలో సిగరెట్టుతో... మరో చేతిలో తన దేహాన్ని ఓ పరికరాన్ని పట్టుకున్నట్టుగా పట్టుకుని... తడుముతూ... అలా చేసి చేసి. .. ఆ మృగశరీరం వేడెక్కింతర్వాత, తన బట్టలు విప్పి, ఆ పాశమస్తకం నేకెడ్‌గా మత్తెక్కిన కళ్ళతో జూస్తూ... ఆ తర్వాత.... పెళ్ళి చేసుకున్నది ఆ లక్ష్యాన్ని సాధించటానికే అన్నట్టు... "భగవాన్! ఎంత దరిద్రుణ్ణి ఎంచుకున్నాను నేను!" మనసులోనే రోదించింది కుసుమ.

సెకండ్ నైట్! ... డెస్పరేటెడ్ నైట్!!

చిన్నసిప్ కొట్టి వచ్చాడు సత్యమూర్తి, ఏడింగ్ ఎట్రాక్షన్‌లాగా నోట్లో కిళ్ళీ నములుతూ...

అప్పటికే ఆ ఇంట్లో ఓ పగటి వాతావరణాన్ని కూడా రుచిచూసింది కుసుమ. షెల్ఫుల్లోనూ, అల్మారాల్లోనూ సెక్స్‌పుస్తకాలు ఓపెన్‌గానే పడేసి వున్నాయి. అంటే అత్తగారు, మరదలు నీరజ, ఇద్దరు మరదులు, ఓ భర్త - అందరూ వాటిని చదివి ఆనందిస్తారన్నమాట. 'అబ్బో! అమెరికన్ కల్చర్' అనుకుంది కుసుమ. 'ప్రేమ'కి తావేలేదు. అంతా కామమే! త్రాగి మత్తెక్కిన మదగజంలా పొగలు సెగలుగా ఉరుకుతున్న కామం తనను నగ్నంగా చేసి లైట్‌ఆర్పకుండానే... మీద బడి... దేవుడా! ఇందుకోసమేనా నీవు స్త్రీని సృష్టించింది.

భర్తేకాదు, ఆ ఇంట్లో ఎవరూ తనని మనిషిగా చూడలేదు. తాను మాత్రం నిజజీవితంలో నరరూప రాక్షసులను చూచింది.

సాయంకాలమవుతున్నంతకీ, గడియారం ముల్లు తిరుగుతున్నంతకీ, - తన గుండెల్లో బేజారు ఎక్కువవుతుండేది. సత్యమూర్తికి మాత్రం, స్వర్గపుటంచులు తాకుతున్నట్టుగా వుండేది. అలా ప్రారంభమైన తన సుమంగళి జీవితం, దినదిన ప్రవర్థమానం చెంది మూడు పురుగులూ, ఆరు పాముల మధ్య, ప్రాణం ఉన్నందుకు బ్రతికేలా చేసేసింది. ఆ ఇంట్లో తనకు ఎదురైన చేదు అనుభవాలు ఎవరితోనైనా చెప్పకుంటే, అసత్యాలుగా మిగిలిపోతాయి తప్ప ప్రయోజనం లేదు.

ఓ రోజు అత్తగారూ, సత్యమూర్తీ పెద్ద మరిది రజనీష్ పెళ్ళిగురించి చర్చించుకుంటున్నారు. ప్రక్కనే, టేబుల్ తుడుస్తున్న కుసుమ, తాను కూడా ఏదో సలహా చెప్పబోయింది. విచిత్రంగా చూశారు తల్లీకొడుకులు తనవైపు.

"చూడమ్మాయ్! ఆడది నోరెత్తి మాట్లాడటం మా వంశంలో లేదు. అది మా సాంప్రదాయం



కాదు. ఇది మొదటి సారి కాబట్టి చెపుతున్నాను." అత్తగారు ఫస్ట్ అండ్ లాస్ట్ వార్నింగ్ ఇచ్చింది.

"రెండోసారి పళ్ళూడతాయి" - సత్యమృగం గొంతుకర్కశంగా.

"మూడోసారైతే!" - అదే శృతిలో అడిగింది కుసుమ. ఆ మరుసెకనుకే చెంప పగిలిపోయింది. వాడుకొట్టిన దెబ్బకి నాలిక కరచుకొని నోట్లోంచి రక్తం కారటం మొదలుపెట్టింది. ఊహ తెలిసింతర్వాత 'దెబ్బ' అంటే ఎలా ఉంటుందో మొదటి సారి రుచి చూసింది.

ఆరోజు రాత్రి సత్యమూర్తి ఇంటికి రాలేదు. చీకట్లో, రోదిస్తూ ఆలా, ఎప్పుడు కునుకు పట్టిందో తెలియదు.

ఎవరో ఒళ్ళంతా తడుముతుంటే, సత్యమూర్తి వచ్చాడనుకుంది. మెల్లగా కళ్ళువిప్పి చూసింది. చీకట్లో సరిగా కన్పించటం లేదు. కళ్ళు నులువుకొని చూసింది. చీకట్లో ఆ ఆకారం వెళ్ళిపోతూ ఉంది. "దొంగ!" అరవబోయింది. కాని దొంగకాదు, ఆ ఆకారం అలావెళ్ళి ప్రక్కగదిలో మంచంమీద పడుకుంది. ఆదెవరో ఊహించటానికి ఎక్కువసేపు పట్టలేదు. పిస్తోలు ఉంటే ఆ రోజు రాత్రి కుసుమ వలుగుర్ని చంపి ఉండేది. మమ్మీని, డాడీని, అన్నయ్యను తలచుకుని రాత్రంతా కుళ్ళికుళ్ళి ఏడ్చింది.

కన్నీరు కూడా కరవైంతర్వాత, ఆమె మనస్సు బండబారింది. రెండురాత్రులూ, రెండు పగళ్ళూ ఆలోచించింది కుసుమ. ఎలాగైనా ఇక్కడ్నించి పారిపోవాలి. వాళ్ళను ప్రత్యక్షంగా ద్వేషించి మాత్రం వెళ్ళలేదు. అసంభవం! అలాంటి వీరోచితకార్యాలు చేస్తే - వాళ్ళు పరమ వీరచక్రలు, పదిలీటర్ల కిరోసిన్ రెడీగా వుంది అందుకు. "ఫస్ట్‌బ్లడ్" సినిమాలో స్టాలన్ గుర్తుకువచ్చాడు కుసుమకు. అవును, ఏ మాత్రం తన ఆలోచనను పసిగట్టినా, తన ఒంటిమీద ఉన్న బంగారం కోసమైనా - తనని చంపుతారు. అనుక్షణం ప్రాణాన్నీ, మానాన్నీ గుప్పెట్లో పెట్టుకుని, ఆ రాత్రంతా కుసుమకు నిద్రరాలేదు. ఆ రాత్రే కాదు, ఆ తర్వాత ఏ రాత్రీ ఆమె నిద్రకు నోచుకోలేదు.

రింగ్ లీడర్‌లా తిరుగుతూ, అనుక్షణం తననీ, తన కదలికల్నీ ఓ కంట కనిపెడుతూ, మనస్సులోని ద్వేషాన్ని బహిర్గతం చేస్తూ, అత్తగారు! ఇంకా గారేవిటి? అత్త. ఈ బాస్టర్డ్‌కి రోజూ నేను కాళ్ళునొక్కాలి. ఇంట్లో ఎవరూ లేకపోతే పీకనొక్కేద్దామనిపిస్తుండేది కుసుమకి.

తను ఇంటికి వెళ్ళటానికి ఏదో బలమైన కారణం కావాలి. కోరి, తనంతట తాను నెత్తిమీద, దేన్తోనైనా గాయం చేసుకుంటే!... లాభంలేదు. అప్పుడుకూడా తనని పంపరు. ఏ గవర్నమెంటు ఆస్పత్రిలోనో విసిరేసి చేతులు దులుపుకుంటారు.

ఆరోగ్యం బాగులేదని చెప్పి, ఒక్క వారంరోజులకి వెళ్తానని అడగాలి, అదికూడా లాభంలేదు. అనారోగ్యం వేమిటి... శవం లేచిపోతుందన్నా పంపరు.

గానీ దేవతలో, దేవుడో కరుణించారు తన పట్ల. ఆ సువర్ణావకాశం రానే వచ్చింది. ఆ రోజు ఉదయం ఇంట్లో ఉన్న ఐదుమృగాలకీ మొదటి మేత వడ్డించి, వాళ్ళు మేస్తుంటే, పశువుల కాపరిలాగా వాళ్ళప్రక్కన నిలబడి వుంది కుసుమ.

"కుసుమా! అలా కూర్చో!" ఖాళీకుర్చీ చూపిస్తూ అన్నాడు సత్యమూర్తి. ఆ తర్వాత అత్త అందుకుంది, ఎంతుచేతనో గొంతు కాస్త శ్రావ్యంగా పలికించటానికి ప్రయత్నిస్తూ.

"చూడమ్మాయ్! రజనీష్‌కి పెళ్ళి ఖాయమైంది. ఓ యాభై వేల దాకా కట్నం వస్తుంది, కానీ అది పెళ్ళి అయింతర్వాతనే వస్తుంది. పోతే, పెళ్ళి ఎత్తటానికి సరిపోగా సొమ్ములేదు. మీ నాన్న గార్ని అప్పగా అడిగి ఓ పదివేలు తెస్తే, కట్నం సొమ్మురాగానే ఇచ్చేస్తాం. ఇంకో కోడలు వస్తే నీకు శ్రమకూడా తగ్గుతుంది."

డామిట్! వీళ్ళ ఇంట్లో పెళ్ళికి మా నాన్న అప్పివ్వాలా! అది కూడా వీళ్ళు తిరిగి తీరుస్తారా!

అదీగాక తనశ్రమ తగ్గించటానికే పెళ్ళి చేస్తున్నట్టు మాట్లాడుతున్నారు.

తలదించుకుని కూర్చున్న కుసుమ రెండు నిమిషాలు మాట్లాడలేదు. అంతలోనే మెరుపులాంటి ఆలోచన తట్టింది కుసుమకి. అవును! ఈ మిష మీద తను పారిపోవాలి. మళ్ళీ ఛస్తే ఈ గుమ్మం త్రొక్కకూడదు. మనసులోని ఆలోచనను ముఖం మీద కన్పించనీయకుండా మెల్లగా అంది.

"ప్రయత్నిస్తాను. నాన్నగారి దగ్గర అంత సొమ్ము రెడీగా వుందో లేదో!"

"అయితే వెంటనే ఉత్తరం వ్రాయి" సత్యమూర్తి అన్నాడు, వీడితాతల సొమ్మేదో తన తండ్రి దగ్గర దాచిపెట్టినట్టు.

"ఉత్తరం వ్రాయటంకాదు, నేనోసారి వెళ్తే బావుంటుంది. డబ్బు వ్యవహారం కదా! ఉత్తరం వ్రాస్తే బాగుండదేమోనని నా అభిప్రాయం. వెళ్లమంటేనే వెళ్తాను."

"వెళ్ళి మళ్ళీ ఎప్పుడొస్తావు?"

"ఓ వారంలో వచ్చేస్తాను"

"ఊ!! డబ్బు తీసుకొస్తావా!"

'ఏమో! నేనెలా చెప్పగలను?"

"అయితే బయల్దేరు, సాయంత్రం గోదావరి ఎక్స్‌ప్రెస్‌కి"

' ఓహ్! అంతేచాలు! మా నాన్న ఇచ్చే పదివేల సంగతి అలా వుంచు. నన్నిప్పుడు వైజాగ్ పంపటం మాత్రం నిజంగా నాకు పదివేలు' అనుకుంది కుసుమ. కానీ తను ఏ మాత్రం బయటపడకూడదు. ఆవులిస్తే, పేగులేం ఖర్మ! రక్తనాళాల్ని సైతం ఎక్కలాగి లెఖ్ఖపెట్టేస్తారు.

గబగబా సూట్‌కేసు సర్దుకుంది. వాళ్ళకి అనుమానం రాకుండా మాత్రం ఓ నాలుగు పాత చీరలూ, జాకెట్లూ అల్మారాలో వదిలేసి, మిగిలిన తనవన్నీ సర్దుకుంది, హృదయంతో సహా.

దటీజ్ ద డే ఆఫ్ లిబరేషన్!!

భవిష్యత్తులో అడుక్కుతిని బ్రతికినా, పడుపు వృత్తి చేసుకు బ్రతికినా – అంతకంటే బెటర్‌గానే వుంటుందన్న నిర్ణయానికొచ్చిన తాను, తన సూట్‌కేసు కూడా తానే మోసుకుంటూ ఆరు నెలల "అరణ్యకాండ"కి సమాప్తం పలికింది.

* * * * *

శుష్కించిన కుసుమనూ, ఆమె ముఖంలో దైన్యాన్ని చూసిన మరుక్షణం సగం అర్థమైపోయింది మమ్మీకీ, డాడీకీ! సిగ్గువిడిచి, తన దౌర్భాగ్యపు అనుభవాన్ని చెప్పకుంది. మనసారా ఏడ్చింది. మొదటసారిగా డాడీ కంటతడి పెట్టుకోవడం చూసింది కుసుమ. అన్నయ్యకు కోపంతో నరాలు బిగుసుకున్నాయి. "పదివేలు తీసుకెళ్ళినా, చెల్లాయి బ్రతుకు బాగు పడుతుందన్న నమ్మకం నాకు లేదు." అన్నాడు నవీన్.

"నేను మళ్ళీ ఆ ఇంట్లో అడుగుపెడితే మిమ్మల్ని మళ్ళీ చూస్తానన్న ఆశ నాకు లేదు" కుసుమ తల్లిని కౌగలించుకుని బావురుమంది. పుట్టింట్లో ఉండటం వాళ్ళకు అవమానకరమైతే, తాను ఏదైనా చిన్న ఉద్యోగం చేసుకునైనా బ్రతుకుతానంది, అడుక్కుతింటానంది, అంతేగానీ, ఆ ఇంటికి మాత్రం పంపవద్దంది

ఆ రాత్రి ఆ ఇంట్లో ఎవరూ నిద్రపోలేదు, ఒక్క కుసుమ తప్ప. ఆరు నెలల తర్వాత, తన ఇంట్లో, నిర్భయంగా ఏడ్చి ఏడ్చి, అలసిపోయి పడుకుంది.

ఆ మర్నాడు సాయంత్రం షాపింగ్‌కి వెళ్దాం రమ్మన్నాడు అన్నయ్య. కుసుమకి క్రొత్తగా అన్పించింది. ఏనాడూ, ఎక్కడికీ తీసుకెళ్ళేవాడు కాదు. అరచి, గీపెట్టినా ఫలితం ఉండేది కాదు. అలాంటిది ఈ రోజు... ఒకసారి ఒళ్ళుగిచ్చుకుని చూసుకుంది. అవును! నిజమే! కలకాదు. నిజంగానే తీసికెళ్తానం

## దశ – దిశ: మహర్దశ! ? మూఢనమ్మకం కాదు!

వాస్తుకి వ్యతిరేకంగా నిర్మించిన కొన్ని కట్టడాలలో నివసిస్తున్న వారు; వ్యాపారం చేస్తున్న వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మనకు తెలిసిందే!

అయితే – వాస్తుకి విరుద్ధంగా నిర్మించిన కొన్ని కట్టడాలలో వుంటున్న వారు; వ్యాపారం చేస్తున్న వారు జాజ్వల్యంగా వెలుగుతున్న వైనమూ మనం చూస్తున్నాం.


కొన్ని కట్టడాలు కొందరికి కలసివస్తే మరికొందరికి కలసిరావు. ఎందువలన?

*'దశ బాగుంటే దిశ బాగుంటుంది' అంటూరు. ఇది ఎంతవరకు నిజం? దశ గొప్పదా – దిశ గొప్పదా?*

నూతన కట్టడానికి శంకుస్థాపన చేసేముందు 'ఆయం' కడతారు. ఆయం అంటే ఏమిటి?

పేరు బలం ఏమిటి?

– మీరు వుంటున్న ఇంటికి సంబంధించిన/కొనబోతున్న స్థలానికి సంబంధించి 'వాస్తు' పరమైన సందేహాలుంటే నేడే ఈ దిగువ పేర్కొన్న చిరునామాకు వ్రాయండి. మీ ప్రశ్నలకు 'రొయ్యూరు సిద్ధాంతి' శ్రీ కోడే మల్లికార్జునరావు సమాధానాలు ఇస్తారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా:



'వాస్తు విశారద'
శ్రీ కోడే మల్లికార్జునరావు
"కానూరు"
విజయవాడ – 520 007

ముఖ్యగమనిక: వాస్తుని మీరు నమ్మకపోవచ్చు. వాస్తు ప్రకారం కట్టడం నిర్మిస్తే నష్టం లేదు. కానీ వాస్తు ప్రకారం నిర్మించకపోతే నష్టాలున్నాయి. యజమాని ఆయుర్దాయం కన్నా గృహ ఆయుర్దాయం ఎక్కువ. ఆ యజమాని వారసులకు/అందులో అద్దెకుదిగేవారికి/దానిని కొనదలచిన వారికి 'వాస్తు' పట్లగురివుండొచ్చు! కనుక ముందు తరాల కోసమైనా వాస్తు ప్రకారం నిర్మించడం మేలు

టున్నాడు. ఇద్దరూ బయల్దేరారు.

జగదాంబ జంక్షన్‌లో ఆటోదిగింతర్వాత "హోటల్ దసపల్లా" లోనికి దారి తీశాడు నవీన్.

'ఇటెక్కడికి?' అంది కుసుమ.

"చెవుతాను రా" – మళ్ళీ సీరియస్‌గా నడవటం మొదలుపెట్టాడు. తాను అనుసరించింది.

"డింపుల్" రెస్టారెంట్‌లోకి వెళ్ళారు. ఆరు నెలల క్రితం కుసుమ కలల్లోని స్వర్గంలా ఉంది లోన, ఓ కార్నర్ టేబుల్ చూసుకుని కూర్చున్నారు. ఈ దేశంలో ఒక అన్నా, చెల్లీ రెస్టారెంట్‌కి రారుగా! అందుకే అందరూ ఆసక్తిగా వీళ్ళనే చూస్తున్నారు. రెండు 'గోల్డ్ కాయిన్" ఏపిల్ జ్యూస్ ఆర్డరు చేసి అన్నయ్య అన్నాడు.

"చెల్లాయ్! నీతో కొంచెం మాట్లాడాలి"

"చెప్పన్నయ్యా!"

"మరేంలేదు! నువ్వు మళ్ళీ ఆ ఇంటికి వెళ్ళవని నిర్ణయించుకున్నావుగా"

"అవును గానీ మీకు భారంగా మిగిలిపోవాలని మాత్రం కాదు. నా దారి నే చూసుకుంటాను."

"నువ్వు నన్ను తప్పుగా అర్థం చేసుకుంటున్నావు. అలా నువ్వు నీ పొట్ట పోషించుకుని బ్రతకగలవో, లేదో అని నేనటం లేదు. ఇకపోతే నువ్వు మాకెన్నడూ భారంకాదు. నువ్వెలా బ్రతికినా, 'ఓటమి'ని అంగీకరించినట్టే అవుతుంది. అలా కాదు. టిట్ ఫర్ టాట్! వాడిని ఎలా అల్లరి పెట్టాలో నాకు బాగా తెలుసు. అయితే నువ్వు కన్వించకూడదు."

"అంటే!"

"అంటే, ఇటు నువ్వు విశాఖపట్నంలో ఉండకూడదు, – అటు హైదరాబాద్‌లో ఉండకూడదు. అంతేకాదు! నువ్వు మళ్ళీ పెళ్ళి చేసుకోవాలి. జీవించే హక్కు భూమీమ్మద ప్రతి ఒక్కడికీ వుంది. నువ్వు సహకరిస్తే, వాడి అంతుతేలుస్తాను."

"కోర్టులూ, పోలీస్ స్టేషన్‌లూ తిరుగుదామంటావా" నిర్జీవంగా నవ్వుతూ!

"కాదు వాళ్ళని త్రిప్పదామంటున్నాను. కానీ అలా చెయ్యాలంటే నీ భవిష్యత్తును గురించిన నిర్ణయం కూడా ఇందులో ఇమిడి వుంది. యూ మస్ట్ గెట్ మారీడ్ ఇమిడియట్లీ!

"అదెలా సాధ్యం అన్నయ్యా! ఈ దేశంలో మొదటి పెళ్ళికే దిక్కులేకుండా ఉన్నారు ఆడపిల్లలు, ఇహ రెండో పెళ్ళి! అది మాత్రం ఇలా కాకుండా ఉంటుందన్న గ్యారంటీ ఏముంది?"

"ఉంది, కనుకనే చెవ్తున్నాను. నీ విషయమంతా విని కన్నీరు కార్చిన వాళ్ళు కూడా వున్నారు. ఒక మాటలో చెప్పానా! 'సతీష్ ఈజ్ స్టిల్ లవింగ్ యూ!' ఇంతకుమునువు కంటే ఎక్కువ ప్రేమిస్తున్నాడు. ఈ క్షణంలో నిన్ను తనభార్యగా చేసుకుని నీ కన్నీరు తుడవాలని ఆరాటపడుతున్నాడు. చెల్లాయ్! అంతా నీ అంగీకారం మీదే ఆధారపడి వుంటుంది."

అన్నయ్య చెప్పిన దాంట్లో నిజం వుండి వుండచ్చు. సతీష్ ఎంతో విశాలహృదయుడు కావచ్చు. లేకపోతే ఈ దేశంలో తనను పెళ్ళి చేసుకోవడానికి మరో మూర్తి ముందుకు రావాలే తప్ప, సతీష్ లాంటి హృదయమున్నవాడు దొరకడు. తనంతటతాను, ఉద్యోగం చేసుకుని ఎలాగూ బ్రతకలేదు. నాలుగు గోడల మధ్య రక్షణలేని దేశంలో నాలుగు వీధుల మధ్య వుంటుందా! ఇంపాసిబుల్!

నవీన్ ఆమెను పది నిమిషాలపాటు ఆలోచనలకు వదిలేశాడు. ఆ తర్వాత కుసుమ అంది "నన్ను చేసుకోవడానికి సతీష్ వాళ్ళ అమ్మగారు ఒప్పుకోరన్నయ్యా! అనవసరంగా వాళ్ళ ఇంట్లో చిచ్చు పెట్టిన వాళ్లమవుతామేమో!

"ఈ రోజు ప్రొద్దున్న దాదాపు రెండు గంటలసేపు ఇదే టేబిల్ మీద కూర్చుని ఆలోచించాం చెల్లాయ్! సతీష్ ఇక్కడే వున్నాడు. నువ్వు ఒప్పుకుంటే– 'ఆపరేషన్ బ్లూస్టార్'లాగా కార్యక్రమం అంతా నేను నడిపిస్తాను. సతీష్ అందుకు సర్వతోముఖంగా, సిద్ధంగా వున్నాడు. ఎవరికీ తెలియదు, నువ్వేమైపోయావో! నాకూ, మమ్మీకి, డాడీకి తప్ప. పదివేలు డ్రాఫ్టూ, నీ హైదరాబాద్ ప్రయాణంకికొన్న రిజర్వేషన్ టిక్కెట్టూ – వాటి ఆధారంగా పోలీస్ కంప్లైంటూ – క్లైమాక్స్‌లో సత్యమూర్తి విత్ మదర్ అండర్ లాకప్!– ఓహో! 'కరమ్‌చంద్ కహానీ'లా వుంటుందిలే వాళ్ళ సంగతి."

"అంటే ఇంకో పదివేలు కూడా వదులుకోవాలా మనం"

"అవసరం లేదు. పోస్టులో అందుకున్న డ్రాఫ్టును, పువ్వుల్లోపెట్టి తిరిగి ఇప్పిస్తారు పోలీసులు. ఆఫ్రికాలో 'బూమెరాంగ్' అనే ఆయుధాన్ని వాడుతారట. దాన్ని ప్రయోగించటం చేతకాకపోతే, తిన్నగా వాపసువచ్చి ప్రయోగించిన వాడికే తగులుతుంటట. సత్యమూర్తి పరిస్థితి అదీ ఇప్పుడు" కుసుమ మాట్లాడకపోవడం చూసి, మళ్ళీ అన్నాడు నవీన్ "నువ్వు ఒప్పుకుంటే రేవు ప్రొద్దున్నే మీ ఇద్దరికీ గుళ్ళో పెళ్ళి!"

కుసుమ మాట్లాడలేదు. అంగీకారంగా తలను మాత్రం ఊపింది.

నవీన్ వెయిటర్‌ను పిలిచి 'ధరణీ' రెస్టారెంట్‌లో 'సతీష్' అనే పేరుగల గెస్ట్, టేబిల్ నెం1లో వుంటాడు. అతనిని పిలుచుకు రమ్మన్నాడు.

కుసుమ ఆశ్చర్యానికి అంతులేదు. అసలు సతీష్ ఊర్నించి ఎప్పుడు వచ్చాడో తెలియదు. అంతా పకడ్బందీగానే చేశారన్న మాట!...

సతీష్ వచ్చాడు. కుసుమ సిగ్గుతోనూ భయంతోనూ తలదించుకుంది.

"ఎక్స్‌క్యూజ్‌మి! ఇప్పుడే వస్తాను" అంటూ నవీన్ వెళ్ళిపోయాడు.

కుసుమకి కాళ్ళు వణకసాగాయి.

"థాంక్ యూ!" అన్నాడు సతీష్

"నో! ఐమస్ట్ థాంక్‌యూ!" అప్రయత్నంగానే అంది కుసుమ.

"ఫరవాలేదు! ధైర్యంగా వుండండి! జరిగినవన్నీ మర్చిపోండి" – సతీష్.

ఆ మాట కుసుమ హృదయాన్ని చల్లగా తాకింది. ఇద్దరి మధ్యా నిశ్శబ్దం రాజ్యం చేసింది ఓ పది నిమిషాలపాటు. 'ఛానెల్ మ్యూజిక్'లో అప్పుడే ఓ బీభత్సకరమైన రాక్ మ్యూజిక్ ముగిసి, ఘంటసాలగారి చల్లని తెలుగు పాట వినవస్తుంది మెల్లగా.

'నిన్ను నిన్నుగా ప్రేమించుటకు, నీ కోసమే కన్నీరు నింపుటకు

నేనున్నానని నిండుగా పలికే, తోడొకరుండిన అదే భాగ్యమూ

– అదే స్వర్గమూ

"ఎక్కడికి పోయావు!" చిరుకోపం ప్రదర్శిస్తూనే అంది కుసుమ, తిరిగొచ్చిన అన్నయ్యను చూస్తూ.

"ఎక్కడికీ పోలేదు. అదిగో, ఆ బార్ కౌంటర్ మీద కూర్చుని మీకన్నా ముందే 'సెలబ్రేట్' చేసుకుంటున్నాను. లెట్స్‌గో" అన్నాడు నవీన్. ముగ్గురూ లేచారు.

స్టీవర్ట్ వారిని సాగనంపుతూ, ఈసారి "థాంక్స్" చెప్పలేదు. "ఆల్ ది బెస్ట్ సార్!" అన్నాడు.

XX XX XX XX XX

"కుసుమ ఎక్కడుందో వెదకటం కాదురా సత్యమూర్తీ! నేను దించబోతున్న ఊబిలోంచి, బయటకు ఎలా రావటమా" అని ఆలోచించు – అనుకున్నాడు నవీన్ స్టేషన్ నుంచి తిరిగివస్తూ.

తాను ఇంతవరకూ చేసింది చెయ్యబోతున్నది 'మనసా: వాచః' సరైందని నమ్ముతూ

XX XX XX XX XX

"ఇంకా నిద్రపోలేదా?" సతీష్ అడుగుతూంటే వాస్తవంలోకి వచ్చింది కుసుమ. ఎప్పుడు నిద్రలేచాడో తెలియదు. సతీష్‌వంక చూసి చిన్నగా నవ్వింది కుసుమ.

"పండుకోండి! ప్రొద్దున్న, రైలు దిగింతర్వాత, ఏడువేల ఎనిమిది వందల అడుగుల ఎత్తుకి బస్సు ప్రయాణం చెయ్యాలి" లాలనగా అన్నాడు సతీష్ మళ్ళీ.

డార్జిలింగ్ మెయిలు ఉత్సాహం 'త్రీమచ్' అయిపోయి, రంకెలు పెట్టసాగింది.